# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

గురువారం । 31 । అక్టోబర్ । 2024 పేజీలు: 8


## మంత్రి నాదెండ్ల మనోహర్‌కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





విశాఖపట్నం అక్టోబర్ 30 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రివర్యులు, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ గౌరవ పెద్దలు నాదెండ్ల మనోహర్ విశాఖ విమానాశ్రయం కు విచ్చేసిన సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి, శాలువా వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే లు, వివిధ నియోజవర్గ ఇన్చార్జి లు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ లు, జిల్లా నాయకులు, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్ లు ,వార్డ్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వీర మహిళలకు, పార్టీ కార్యకర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

### బీచ్ తీర ప్రాంతాన్ని, కాపులుప్పాడను పరిశీలించిన

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్



విశాఖపట్నం అక్టోబర్ 30 మనం న్యూస్: విశాఖ నగర సముద్ర తీర ప్రాంతాన్ని కలుషితం కాకుండా మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ పి.కృష్ణయ్య జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ఆర్.కె.బీచ్ పరిసర ప్రాంతాలను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఛైర్మన్ మాట్లాడుతూ బీచ్ లో కాలువలు, గెడ్డలు ద్వారా సముద్రం లోనికి చేరే మురుగు నీరు ఒక కిలోమీటర్ వరకు పైపులైను ద్వారా చేరేలా చర్యలు చేపట్టాలని, తద్వారా సముద్ర తీర ప్రాంతం దుర్వాసన రాకుండా పరిశుభ్రంగా ఉంటుందని కమిషనర్ కు సూచించగా:, నగరం లో సీవరేజ్ ట్రీట్ ప్లాంట్లు డిసెంబరు 2024 కు ఒకటి ఆగస్టు 2025 నాటికి ఒకటి సిద్ధం చేసి మురుగు నీరును సముద్రం లోనికి శుద్ధి చేసి విడుదల చేసే ప్రక్రియ త్వరలో జరుపుతామని కమిషనర్ ఛైర్మన్ కు తెలిపారు. అనంతరం ఛైర్పర్సన్ కాపులుప్పాడ డంపింగ్ యార్డ్, జిందాల్ వేస్ట్ టు ఎనర్జి ప్లాంటును జివిఎంసి అధికారులు, జిందాల ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ప్లాంట్ కు విశాఖ నగరం తో పాటు విజయనగరం, శ్రీకాకుళం, నెల్లిమర్ల ప్రాంతాల నుండి రోజుకు 1100 మెట్రిక్ టన్నుల వ్యర్ధాలను సేకరించి విద్యుత్ తయారి ప్రక్రియ జరుపుతున్నామని ఛైర్మన్ కు అధికారులు వివరించారు. ప్లాంట్ యొక్క పనితీరును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిందాల్ ప్రతినిధులు వివరించారు. అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్‌ను డంపింగ్ యార్డు

..మిగతా 2లో

## కాలుష్య నియంత్రణా చర్యలపై ఆరా

జిందాల్, మరిడీ ప్లాంట్లు సందర్శించిన

ఏపీసిబి ఛైర్మన్ కృష్ణయ్య

జిందాల్లో దుర్వాసనపై ఆరా

2





## అమరవీరులను స్మరించుకుంటూ

# కొవ్వొత్తుల ర్యాలీ

విశాఖపట్నం అక్టోబర్ 30 మనం న్యూస్: విశాఖ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఆధ్వర్యంలో బీచ్ రోడ్ నందు పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ నగర పోలీసులు "కొవ్వొత్తుల ర్యాలీ" ని నిర్వహించారు

బుధవారం సాయంత్రం బీచ్ రోడ్ నందు గల విక్టరీ ఎట్ సీ వద్ద నుండి పోలీసు మెస్ వద్ద ఉన్న అమరవీరుల స్మృతి స్థూపం వరకూ నిర్వహించిన ఈ కొవ్వొత్తుల ర్యాలీ నందు పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్మృతి స్థూపం వద్ద సిపి గారు మాట్లాడుతూ పోలీసు శాఖ లో విధులు నిర్వర్తిస్తూ,పగలూ రాత్రీ పనిచేస్తూ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కోసం, వారిని స్మరించుకుంటూ ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించ్చారు, త్యాగం చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం ఎల్లవేళలా అండగా ఉండాలని, వాళ్ళు చేసిన

..మిగతా 2లో





మెగా డీఎస్సీ షెడ్యూల్ ప్రాంతంలో

## స్థానిక ఐక్య అభ్యర్థుల భర్తీ చేయాలి

ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్

రామారావు దొర డిమాండ్

2

బీచ్ తీర ప్రాంతాన్ని, కాపులుప్పాడను పరిశీలించిన

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్

**మొదటి పేజీ తరువాయి...**

వద్ద ర్యాగ్ పికర్స్ తో మాట్లాడుతూ వారి పనితీరును వివరాలను అడిగి తెలుసుకొని వారి కొరకు ప్రత్యేకంగా ఒక షెడ్డును ఏర్పాటు చేయాలని జివిఎంసి పర్యవేక్షక ఇంజినీరు గోవిందరావుకు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్ కు చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమాలలో జివిఎంసి ప్రధాన ఇంజినీరు పి.శివప్రసాద్ రాజు, పర్యవేక్షక ఇంజినీరు కె.వి.ఎన్.రవి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జాయింట్ ఛీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరు కె.రమేష్, ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరు పి.వి.ముకుందరావు, జోనల్ కమీషనర్లు కె.శివప్రసాద్, పి.సింహచలం, మల్లయ్యనాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఏడుకొండలు, రత్నాకర్ రెడ్డి, దిలీప్, జిందాల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణా చర్యలుపై ఆరా

**జిందాల్, మరిడీ ప్లాంట్లు సందర్శించిన ఏపీసిబి చైర్మన్ కృష్ణయ్య**

**జిందాల్లో దుర్వాసనపై ఆరా**

మధురవాడ అక్టోబర్ 30మనం న్యూస్ : పరిశ్రమలు కాలుష్య నియంత్రణ. దాని కోసం చేపడుతున్న చర్యలుపై ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి. కృష్ణయ్య ఆరా తీసారు. బుధవారం జీవీఎంసీ మధురవాడ జోన్-2 పరిధిలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డుని ఆకస్మింగా సందర్శించారు. ఈ సందర్భంగా జిందాల్ వేస్టే మేనేజ్మెంట్ ప్లాంట్లో యాజమాన్య ప్రతినిధులు, సంభందిత జీవిఎంసీ అధికారులతో సమావేశమయ్యారు. డంపింగ్ యార్డులో నిర్వహిస్తున్న



జిందాల్ తో పాటు ఇతర సంస్థలు కాలుష్య నివారణ ఇతర అంశాలుకి సంభందించి ఆయా సంస్థలు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు, ఆయా పరిశ్రమల యాక్టివిటీ, వ్యర్ధాలు ఎక్కడ నుంచి ఏఏ పద్ధతులు ద్వారా తీసుకువస్తున్నారు తదితర అంశాలు ఆరా తీశారు. జిందాల్ ప్లాంట్ లో ఆయన మొక్క నాటారు. ఇక్కడ వెలువడుతున్న దుర్వాసనపై ఆరా తీశారు. వర్షం బైటకి వెళ్లడానికి వీలు లేక ఇక్కడ నిల్వ ఉండడంతో దుర్వాసన వచ్చిందని. ఇతర కారణాలు చెప్పే ప్రయత్నం చేయగా ఆయన సంతృప్తి చెందలేదు.

**మరిడి ఎకోలో పలు అంశాలుపై ఆరా:**

అనంతరం మరిడి ఎకోని సందర్శించారు. ఇక్కడకు ఏ రకమైన వ్యర్ధాలు, ఎక్కడ నుంచి తెస్తున్నారు. నిల్వ ఉంచే పద్ధతులు, ప్రాసెస్ పద్దతులు, ప్రాసెస్, ఉత్పత్తి చర్యల్లో ఎంత మంది కార్మిలను ఉపయోగిస్తున్నారు. వారికి కల్పిస్తున్న రక్షణ చర్యలు తదితర అంశాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా సదరు ప్రతినిధులు మాట్లాడుతూ తాము 650 ఆస్పత్రులు, క్లినిక్లు, ఇతర ప్రాంతాలు నుంచి వ్యర్ధాలు తీసుకుంటున్నామని, కొన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వ్యర్ధాలు సక్రమంగా ప్రాసెస్ చేయడం లేదని చెప్పారు. కార్యక్రమంలో జీవీఎంసీ చీఫ్ హెల్త్ ఆఫీసర్ నరేష్, ఈఈ దిలీప్కుమార్, ఎస్ఈ గోవిందరాజులు, జెడ్సీ సింహాచలం, ఏపీసిబి డీఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులను స్మరించుకుంటూ

# కొవ్వొత్తుల ర్యాలీ



**మొదటి పేజీ తరువాయి...**

త్యాగం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం, మనం కూడా ఈ రోజు మన దేశం కోసం, మన రాష్ట్రం కోసం, మన నగరం కోసం ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధముగా ఉందామని ప్రతిజ్ఞ చేసుకుందాం, మాజీ అమెరికా అధ్యక్షుడు ఒక గొప్ప వాక్యం చెప్పారు, అది మనందరం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి, "మన దేశం మన కోసం ఏమి చేసిందని అడగకూడదు,మనం మన దేశం కోసం ఏమి చేశామని ప్రశ్నించుకోవాలి", అలాంటి అవకాశాన్ని మనందరం సద్వినియోగం చేసుకోవాలి, మరొక్కసారి ఈ సందర్భముగా మనందరం మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తామని ఈ సందర్భముగా ప్రతిజ్ఞ చేసుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి-01(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల , జాయింట్ సిపి(ఇంచార్జీ) డి.సి.పి-02(ఎల్ అండ్ ఓ) డి.మేరి ప్రశాంతి,ఐ.పీ.ఎస్., ,నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ షెడ్యూల్ ప్రాంతంలో

# స్థానిక ఐక్య అభ్యర్థుల భర్తీ చేయాలి

**ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్**






పెదబయలు అక్టోబర్ 30మనం న్యూస్ : అల్లూరి జిల్లా పాడేరు పట్టణ ప్రాంతంలో మెగా డీఎస్సీ లో ప్రకటించిన 2024 ఏజెన్సీ పోస్టులకు షెడ్యూల్ ప్రాంతంలో స్పెషల్ నోటిఫికేషన్ ద్వారా స్థానిక ఎస్టి అభ్యర్థులతో భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామరావు దొర డిమాండ్ చేసారు. ఆదివాసి జాయింట్ ఎక్షమ్ కమిటీ ఆద్వర్యంలో ఈ రోజు జరిగిన ఐటిడిఏ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు స్థానిక షెడ్యూల్ అభ్యర్థులతో భర్తీ చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు చేయాలని నిరుద్యోగ యువతతో ఈరోజు గిరిజన విద్యార్థి సంఘం లైబ్రరీ నుండి ఐటిడిఏ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2024 లో ఉపాధ్యాయ నియమకల్లో మెగా డీఎస్సీ నిర్వహించడం వల్ల ఆదివాసులకు తీవ్ర నష్టం జరుగుతుందని దొర అన్నారు .దాంట్లో భాగంగానే ఆదివాసి ప్రాంతంలో ఐటిడిఏ పరిధిలో స్పెషల్ డిఎస్సి ద్వారా ఏర్పాటు చేసి స్థానిక ఆదివాసులతో పోస్టులను కూడా భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఎలక్షన్స్ సందర్భంలో ముఖ్యమంత్రివర్యులు జీవో నెంబర్ 3 మళ్లీ తీసుకొస్తామని అరకు వేలి లో బహిరంగ సమావేశంలో హామీ ఇచ్చారు కావున. ఆదివాసిప్రాంతాలో నిరుద్యోగులకు మంచి చేకూర్చేలా ఏదైతే 2024 పోస్టులును స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలని ఆదివాసి జేఏసీ తెలియజేస్తుంది,కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ యొక్క ఉద్యోగ నియామకాలపై ఆదివాసులకు అన్యాయం జరిగితే ఆదివాసి ప్రజలు నిరుద్యోగులు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో జెసి కన్వీనర్ రామారావు దొరగారు గారు, కో కన్వీనర్ సురేష్, గిరిజన సంఘ నాయకులు కిషోర్, మాధవ్, నిరుద్యోగులు శ్రీనివాసు ,సుందర్ ,రాజ్ కుమార్, సుధాకర్, రాజబాబు ,రామారావు, చందన్, చంటిబాబు, అర్జున్,ప్రవీణ్,మధన్,శివ,ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రెండు పశువులపై ఒకేరోజు పులి దాడి



కూనవరం అక్టోబర్ 30 మనం న్యూస్ మండలంలోని గత 15 రోజులు 20 రోజుల నుండి పులి సంచారం జరుగుతున్నట్టు పులి పాదముద్రలను గుర్తించిన అడవి శాఖ వారు ప్రజలను అలాగే వ్యవసాయదారు రైతులు ఉపాధి హామీ కూలీలు వారి పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని గ్రామ సభను ఠంఖ వేయించడం జరిగింది ఇందులో భాగంగా ఈరోజు కారక గూడెం మండలం బోదునూరు గ్రామంలోని త్రుష్టి వారి గుంపు ఇండ్ల కి 200 మీటర్ల దూరంలో పశువులను దొడ్డి లో పశువులను ఉంచడం జరుగుతుంది, ఉదయాన్నే రైతు సోడె శీను మేతకు పశువులను వదులుదామని వెళ్ళగా ఒక దుక్కి ఎద్దు పై పెద్ద పులి దాడి చేసి తీసుకు వెళుతున్న తరుణంలో సోడె శ్రీను గట్టిగా అరుపులు అరవడంతో పెద్దపులి కాలవ గట్టు దుక్కటే ఎత్తుని తీసుకు వెళ్లలేక కాల లో వదిలేసి అడవిలోకి జారుకుంది అక్కడనుండి గ్రామంలోకి వచ్చి అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించగా సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పెద్దపులి అడుగులను గుర్తించి ఇది పెద్ద పులి దాడి నిర్ధారించడం జరిగింది, గ్రామస్తులకు ఎఫ్ఆర్ఓ మీరు పెద్ద పులికి ఎటువంటి హాని తలపించ వద్దు జీవరసాయన మందులు వాడి దాని ప్రాణానికి ఎటువంటి హాని జరిగించ కూడదని పెద్దపులికి ఏమైనా హాని జరిగితే చనిపోయిన పశువులకు గాని ఇక ఇతర ప్రాణులకు గాని అటవీ శాఖ నుండి



ఎటువంటి నష్ట పరిహారం అందదని ఎవరైనా ఉలికి హాని తలపెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కనుక పులిని త్వరలో బంధిస్తామని వారు తెలియజేశారు, ఇదే క్రమంలో సాయంత్రం మరల త్రుష్టి జోగారావు అడవిలో పశువులను మేపుతుండగా పులి మరల ఒక ఆవు పై దాడి చేసి తీసుకు వెళ్లే ప్రయత్నం చేయగా పశువుల కాపరి అయిన దృష్టి జోగారావు అరుపులు అరవడంతో ఆ శబ్దానికి పులి ఆ పశువును అక్కడే వదిలేసి అడవిలోకి జారుకుంది అక్కడనుండి వచ్చి అటవీశాఖ వారికి సమాచారం అందించగా వారు కూడా అక్కడికి వెళ్లి ఇది కూడా పెద్దపులి దాడే అని వారు నిర్ధారించడం జరిగింది, పెద్దపుల్లి దాడి చేసి చంపిన రెండు పశు వుల దగ్గర టాపింగ్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది ఎఫ్ఆర్ఓ కరుణాకర్ పశువులను మేపేందుకు ఎవరూ కూడా అడవి ప్రాంతాలకు వెళ్ళొద్దని ప్రజలకు అటవీశాఖ అధికారులు తెలియజేస్తున్నారు

## ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో సిబ్బందికి తప్పని ఇబ్బందులు



ఎటపాక:అక్టోబర్ 30 మనం న్యూస్:ముంపు మండలాల్లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో వైద్యశాల సిబ్బందితోపాటు రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ సీనియర్ నాయకులు రంభలా నాగేశ్వరావు అన్నారు.అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని ముంపు మండలాల్లో నూతనంగా నిర్మించిన భవనాలను సక్రమంగా లేకపోవడంతో సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలం వర్షం కురుస్తుందని, రోగులు ఎక్కడ కూర్చోవాలో పరిస్థితి ఆయన తెలిపారు.ముఖ్యంగా ఎటపాక మండలంలోని లక్ష్మీపురం, నెల్లిపాక, గౌరీ దేవి పేట గ్రామంలో కోతుల బెడద భరించలేకపోతున్నామని ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఆందోళన చెందుతున్నారనీ,కోతులు ఆసుపత్రి లోపలకు జొరబడి ఆసుపత్రి సామాగ్రి నాశనం చేయడమే కాకుండా రోగులు,ఆసుపత్రి సిబ్బంది పై దాడికీ పాల్పడుతున్నాయని,ఏది దొరికితే అది ఎత్తుకెళు తున్నాయని,అదిలించబోతే మీదపడి గాయపరుస్తున్నాయని, చేతిలోనో, సంచిలోనో ఏదైనా తీసుకుని వీధుల్లో నడుస్తున్నవారి పైనా దాడి చేసి ఆవేదన చెందుతున్నారనీ,దీనికి కారణం ఆసుపత్రి ఆవరణలో పై కప్పు ఓపెన్‌గా ఉండడం వల్ల లోపలికి కోతులు వస్తున్నాయని,అంతేకాకుండా ఆసుపత్రి గేట్ లేకపోవడంతో లోపలికి వెళ్లి వస్తువులని చిందరవందర చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వైద్యశాల ఆవరణం ఓపెన్ గా ఉండటం వల్ల ఇలా జరుగుతుందని దానికి శాశ్వత పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చూపించాలని,కోతుల బెడద నుండి కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. స్థానిక నాయకులు వరద బ్రహ్మం,మొల్ల సతీష్,వైద్య శాల సిబ్బంది, గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన మత్స్యకార నాయకులు

భీమునిపట్నం, అక్టోబర్ 30, మనం న్యూస్: రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను జీవిఎంసీ 4 వ వార్డు మత్స్యకార నాయకులు విశాఖ లోని టీడీపీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామం లోని మత్స్యకార సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం లో కోరారు. ముఖ్యం గా మినీ జెట్టి నిర్మాణం, చేపలు నిల్వ చేసేందుకు ఐస్ ప్లాంట్, చేపలు వేలం వేసేందుకు గది తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జీవిఎంసీ 4 వ వార్డు మత్స్యకార నాయకులు గరికిన ఎల్లయ్య (కింగ్ ), సూరాడ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.





## యువతకు ఉపాదిఅవకాశాలు కల్పించడమే నైపుణ్య గణన ముఖ్య ఉద్దేశ్యం

### ఎంపీడీఓ కుమార్

అనంతగిరి అక్టోబర్30(మనంన్యూస్) : జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ ఎవివికుమార్ ఆధ్వర్యంలో మండలప్రజాపరిషత్ కార్యాలయం సమావేశమందిరంలో మండలంలోగల 21 సచివాలయం సిబ్బందిలకు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం అయిన స్కిల్ సెన్సస్ సర్వే (నైపుణ్యగణన)పై బుదవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శిక్షణ బాగంగా సచివాలయ సిబ్బందికి అవగాహచేస్తూ ఇంటింటికి వెళ్లి15నుండి59 సం,,లోపు వయస్సు గల ప్రతి ఒక్కరికీ నైపుణ్య గణన సర్వే చేసి ఆన్లైన్ లో నమోదు చేయవలసి ఉంటుందని,ఆన్లైన్లోనమోదు అనంతరం వారి ఆశక్తిమేరకు ప్రభుత్వం తదుపరి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాదిఅవకాశాలు కల్పించడమే స్కిల్ సెన్సస్ సర్వే ముఖ్య ఉద్దేశ్యమని,సోమవారం నుండి నెల రోజులు పాటు సచివాలయం సిబ్బంది ఇంట . అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసునేలా ప్రోత్సహించాలని సచివాలయంసిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమానికి టిఓటిలు అనంతగిరి పంచాయితీ కార్యదర్శి సి హెచ్ దేవా ఎన్ ఆర్ పురంసెక్రటరీ గురునాధం అవగాహన కల్పించారు.

## అట్టహాసంగా గంటా రవితేజ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం, అక్టోబర్ 30, మనం న్యూస్: నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు టీడీపీ యువ నాయకులు గంటా రవితేజ జన్మదిన వేడుకలు భీమిలి పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి రవితేజ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ ఘనంగా సత్కరించారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద గజమాల తో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను రవితేజ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున యువ నాయకులు రవితేజ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తు జేజేలు పలికారు. వార్డు అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్, బీ జాగ్ రెస్టారెంట్ అధినేత ఏ. శ్రీకాంత్ లు రవితేజ ను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ ఇంత అభిమానం చూపిస్తున్న నియోజకవర్గం ప్రజలకు ఋణపడి ఉంటానని అన్నారు. నియోజకవర్గం లో గంటా శ్రీనివాసరావు పిలుపుమేరకు టీడీపీ సభ్యత్వాలు పూర్తి చేసి గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. నియోజకవర్గం అభివృద్ధి కి, సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం ప్రజలకు దీపావళి, నాగులచవితి శుభాకాంక్షలు తెలియచేసారు. అన్నా క్యాంటిన్ లో బుధవారం ఉచితంగా 3 పూటలా భోజనం కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు భీమిలి నియోజకవర్గం ముఖ్య నాయకులు మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా పార్లమెంటరీ కమిటీ సభ్యులు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

## పలువురు కార్యకర్తలను పరామర్శ

దేవీపట్నం అక్టోబర్ 30 (మనం న్యూస్): అల్లూరిసీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం లో ఎమ్మెల్సీ అనంత బాబు,మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి పర్యటించారు. జడ్పిటిసి భర్త శిరసం పెద్దబ్బాయి దొర ఇటీవల కాలంలో అనారోగ్యం చెందడంతో వారిని పరామర్శించారు. అలాగే సాక్షి రిపోర్టర్ కాలిచర్ల బుజ్జి బాబు మాతృవియోగం కలగడంతో వారిని వారి కుటుంబాన్ని పరామర్శించారు. సీనియర్ నాయకులు దేవర కన్నయ్య యాక్సిడెంట్ కి గురవడంతో వారిని పరామర్శించారు. మండల మాజీ జడ్పిటిసి మట్టా రాంబాబు రాణి,మరియు ఆ గ్రామ వైస్ ప్రెసిడెంట్ బుడ్డిగ శ్రీనివాసు తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇంటికి వెళ్లి పలకరించి వారి బాగోగులు తెలుసు కున్నారు. మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తల బాగోగులు ఎంతో ముఖ్యమని ప్రతి కార్యకర్తకి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ కుంజం మురళి, జిల్లా ఉపాధ్యక్షులు కందులు బాబ్జి, వైస్ ఎంపీపీ గారపాటి మురళి, ఇందుకూరుపేట సర్పంచ్ కారం కృష్ణ బాబు, కట్ట సత్తిబాబు,పోలిశెట్టి రామకృష్ణ, గొర్లే చిన్ని ,బండారు పెద్ధా,ఆకుల లక్ష్మణ రావు, కర్ణం, వంగూరు పోచమ్మ,మరియు ఎంపీటీసీలు, రంపచోడవరం మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్న దొర, జిల్లా కార్యదర్శి పండా రామకృష్ణ, సర్పంచ్ బొజ్జ య్య మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీఎం పాలెంలో ఘనంగా

## గంటా రవితేజ జన్మదిన వేడుకలు

**గరే గురునాద్ ఆధ్వర్యంలో గంటా రవితేజ చేతుల మీదుగా వందల మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ**

**వందలమంది అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమాలు**

**కెవిఆర్ కార్యాలయం వద్ద ఘనంగా కేక్ కటింగ్ వేడుకలు**

**గంటా రవితేజ పై అభిమానాన్ని చాటుకున్న కెవిఆర్ క్యాటరింగ్ అధినేత గరే గురునాథ్**

మధురవాడ అక్టోబర్ 30 మనం న్యూస్ : జీవీఎంసీ ఆరో వార్డు పరిధి పిఎం పాలెం సమీపంలో కెవిఆర్ క్యాటరింగ్ అధినేత టిడిపి విశాఖ పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ జన్మదిన వేడుకలు బుధవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా పిఎం పాలెం సమీపంలో ఉన్న

పరశురాం గురుస్వామి పీఠంలో 500 మంది అయ్యప్ప స్వామి లకు అన్నదానం కార్యక్రమన్ని నిర్వహించారు.అలాగే కెవిఆర్ క్యాటరింగ్ కార్యాలయం నందు గరే గురునాథ్,రెడ్డి సత్యనారాయణలతో కలిసి గంటా రవితేజ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు.అనంతరం 200 మంది వృద్ధులకు గంటా రవితేజ చేతుల మీదగా దుప్పట్లు పంపిణీ చేపట్టారు. భారీగా అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఆరో వార్డు అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు, టిడిపి ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ పెంటకోట బబ్బేలు,కోప్పక రామకృష్ణ కొల్లి బాబ్జి కొరగంజి సూరిబాబు అబ్దుల్ భాష రెడ్డి వెంకటరమణ పోతిన రమణ పిల్లా రమేష్ పోతిన నాయుడుబాబు రమణ పోతిన నాయుడు గండిబోయిన లక్ష్మి సంతోషి తదితరులు పాల్గొన్నారు.



# అయ్యన్న విద్యాసంస్థలలో ముందుగానే దీపావళి పండుగ

కె.కోటపాడు,అక్టోబర్30:ఆనంద కాంతులు దీపావళి పండుగ అయ్యన్న విద్యాసంస్థలలో ముందుగానే అంబరాన్ని అంటింది. ప్రతి పండగలాగే ఈ దీపావళి పండుగను కూడా విద్యా సంస్థల ప్రాంగణంలో ముందస్తుగా వేడుకగా నిర్వహించారు.అయ్యన్న స్కూల్, జూనియర్,డిగ్రీ కాలేజీల విద్యార్థుల ఆనందోత్సహాలు నడుమ బుధవారం దీపావళి ఘనంగా నిర్వహించారు. దీపావళి బాలసంచా వెలిగించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా అలరించాయి.కాకర పువ్వొత్తుల వెలుగుల్లో పిల్లల మోములు మెరిసాయి. చిచ్చు బుడ్డుల కాంతుల నడుమ చిన్నారులకేరింతలు మిన్నంటాయి. అందరి మోముల్లో ఆనంద కాంతులు విరిసాయి. విద్యార్థుల్లో ఉత్సాహం ఉరకలేసింది. ప్రమిదల ఆకారంలో స్కూల్ కాలేజీల ఉపాధ్యాయులు, అధ్యాపకులు వేసిన రంగురంగుల రంగవల్లులు ముందస్తు దీపావళి వేడుకలకు ప్రత్యేక అలంకారంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాశీం చిన్నారులకు,విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకుముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.




# ఉపాధ్యాయులకు తరాల్ మెథడాలజీపై శిక్షణ కార్యక్రమం

ముంచంగిపుట్టు అక్టోబరు 30 (మనం న్యూస్): విద్యార్థుల య్నొక్క సామర్థ్యాలు మెరుగు పరచడానికి “తరాల్ మెథడాలజీ” ప్రకారం కృత్యధార పద్ధతిలో విద్య బోధనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల గిరిజన ఆశ్రమ బాలురు పాఠశాల1తో పాటు గిరిజన ఆశ్రమ పాఠశాల 2 లో శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. మూడు రోజులపాటు మండలంలో గల వివిధ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కృత్యధార పద్ధతిలో విద్య బోధనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి కే కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. తెలుగు, గణితం సబ్జెక్టులపై మూడు నుండి పదవ తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు కృత్యధార పద్ధతిలో బోధించే విధానం పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగు సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులకు ప్రారంభస్థాయి, అక్షరస్థాయి, పదాల స్థాయి, వాక్యాల స్థాయి, ఫేరా స్థాయి, కథ స్థాయిలను సాధించే బోధన అభ్యాసన మెరుగుదల విద్య బోధనతో పాటు, గణితంలోను ప్రారంభస్థాయి నుండి భాగహారాలు స్థాయి వరకు సాధించేందుకు “తరాల్ మెథడాలజీ” ప్రకారం కృత్యధార పద్ధతిలో వివిధ ఆటలు, పాటలతో విద్యార్థులకు బోధించే విద్యా విధానం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, రానున్న రోజుల్లో ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులు బాగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నవంబర్ నెలలో రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో 90 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, మండల్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ కే కామేశ్వరరావు, కే సూర్యనారాయణ, కే దాసయ్య, భాస్కర్ రావు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ ఓ భాస్కర్ రావు, సీఎంఓ జ్ఞాన ప్రకాష్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# రంగనకొండ, చోటా ముక్కిపుట్టు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ముంచంగి పుట్టు అక్టోబర్ 30 (మనం న్యూస్) : మండలంలో రంగనకొండ, చోటా ముక్కిపుట్టు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించి గిరి గ్రామంలోని సహజ సిద్ధంగా దొరికే ఆవుపేడతో తయారు చేసే ఘనజీవామృతం వాడకం ద్వారా పంటలు అధిక దిగుబడితో పాటు లాభదాయకం ఉంటుందని రంగనకొండ, చోటాముక్కిపుట్టు గ్రామాలలో రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ శ్రీనివాస బాబు అవగాహన కల్పించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ యూరియా డిఎఫ్ఈ ఎరువుగా వాడినట్లయితే భూమి విషపూరితంగా మారే







అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఆ పంటలను తినడం ద్వారా ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. రైతులు ఘనజీవామృతం సహజ సిద్ధంగా దొరుకుతుందని తక్కువ పెట్టుబడితో తయారు చేసుకుని వ్యవసాయ పంటలు యూరియాగా వినియోగించుకోవచ్చు అన్నారు. దేశి ఆవు పేడ 100 కేజీలు రెండు కేజీల బెల్లం రెండు కేజీల శెనగపిండి గుప్పెడు పుట్టమన్ను తగినంత ఆవు మూత్రం పేడలో చల్లుతూ కలుపుకొని తయారుచేసుకుని నీడ ప్రదేశంలో ఆరబెట్టుకోవాలన్నారు. తయారుచేసిన మిశ్రమాన్ని గుండు కొట్టి గోనెసంచిలో 6 నెలల వరకు నిల్వ ఉంచుకోవచ్చు అన్నారు. ఇలా తయారుచేసిన జనజీవామృతం దమ్ములో చల్లుకోవాలని ఆ తర్వాత భూమిని సారవంతంగా ఉపయోగపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. నవధాన్యాలు భూమిలో చల్లడం ద్వారా జీవవైద్యం పెంచుకోవచ్చని భూమి తేమశాతం తగ్గిపోకుండా కాపాడుకోవచ్చు అన్నారు. నవధాన్యాలు భూమిలో వేయటం వలన అనేక రకమైన పోషకాలు భూమిని అందిస్తుందని ఏనుగురాయి, బంగారుమెట్ట పంచాయితీ రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏనుగురాయి సర్పంచ్, నరసింగరావు తో పాటు మాధవరావు, కిరణ్, కుమార్, రఘునాథ్, వరహాలమ్మ, యమునా, వెంకటరాజు, దామోదరం, సత్యనారాయణ, కాఫీ లైజన్ వర్కర్, గ్రామస్తులు, టి మహదేవ్, పి దొన్ను, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



గంగవరం, అక్టోబర్ 30 మనం న్యూస్:గంగవరం లో బుధవారం మధ్యాహ్నం గంగవరం మధ్యవీధి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రంపచోడవరం మండలం చిన్న గెద్దాడ గ్రామానికి చెందిన కలుముల జోగిరెడ్డి తన బంధువు ఎండపల్లి రాయుడుతో కలిసి మోటార్ సైకిల్ పై పాత గంగవరం వెళుతుండగా అతనికి ఎదురుగా వస్తున్నా కొత్తపల్లి వైపు నుండి అతి వేగంగా వచ్చిన మోటారుసైకిల్ కలముల జోగారెడ్డి కి తలకు బలం గా గాయమైంది మరియు మోటార్ సైకిల్ నడుపుతున్న ఎండపల్లి రాయుడుకు కాళ్ళకు చేతులకు రక్తపు గాయాలు తగిలాయి వాళ్లని దగ్గరలో ఉన్న గంగవరం ఆసుపత్రికి తరలించగా కలుముల జోగారెడ్డికి బలంగా తలకు గాయం అయిన వల్లన మరణించాడు, సదరు విషయము గంగవరం డాక్టర్ నిర్ధారించినారు జరిగిన ప్రమాదంపై కనుమూల జోగారెడ్డి భార్య ఫిర్యాదు చేయగా గంగవరం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినారు గంగవరం ఎస్ ఐ డి,భూషణం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పి.ఓ బంగ్లా ఎదురుగా రెండు వైన్ షాప్‌లు ఊరికి దూరంగా ఉండాలి

**నిబంధనలకు విరుద్ధంగా ఎలా ఏర్పాటు చేస్తారు**

**సీపీఎం పార్టీ డిమాండ్**

రంపచోడవరం, అక్టోబర్ 30 మనం న్యూస్: రంపచోడవరం లో బుధవారం జరిగిన సమావేశం లో రంపచోడవరంసెంటర్లో ,ఐటీడీఏ పి.ఓ బంగ్లా ఎదురుగా ఉన్నా రెండు బ్రాందీ షాపులు నిత్యం జన%శీ% తిరిగే ప్రాంతంలో పెట్టారని దీనివల్ల మహిళలకు ఇతర ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కన 100 మీటర్లు దూరం కూడా లేకుండా వైన్ షాపులకు ఎలా పర్మిషన్ ఇస్తారని, వెంటనే వాటిని ఊరికి దూరంగా పెట్టాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.

ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన్న.కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్ల.వాణిశ్రీ మాట్లాడుతూ స్థానిక రంపచోడవరం బస్ స్టాండ్ పక్కన ఉన్నా వైన్ షాప్ బస్ స్టాండ్, కాలేజ్, హై స్కూల్, హాస్పిటల్ కీ వెళ్లే ప్రధాన రహదారికీ మధ్యలో ఉందని నిరంతరం ప్రజలు తిరిగే ప్రాంతంలో ఉందని, రెండవ వైన్ షాప్. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బంగ్లాకి ఎదురుగా ఉండటం గమనార్హం అని వీటిని వెంటనే ఊరికి దూరంలో పెట్టాలని సీపీఎం పార్టీగా డిమాండ్ చేశారు. దీనికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల వసతి గృహాన్ని వెంటనే ప్రారంభించాలి

ముంచంగిపుట్టు అక్టోబర్ 30 (మనం న్యూస్): అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల నూతన భవనం వెంటనే ప్రారంభించాలని, వసతి గృహాల నూతన భవనం ఎదుట బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీను, కే.బాలన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించాలని, బాలికల నూతన భవనాన్ని నిర్మించి సుమారు ఏడాది పూర్తయింది నేటి వరకు హాస్టలును తెరవకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు.విద్యార్థినిలు తమ స్వగ్రామం నుండి కళాశాలకు రావటం వలన ఎప్పుడు ఏం జరుగుతుందోనని విద్యార్థినిల తల్లితండ్రులు బిక్కుబిక్కుమంటు ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొందని,రోజు ఇదే విధంగా క్లాసులకు రావాలంటే విద్యార్థినిలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నూతనంగా నిర్మించి ఉన్న బాలికల హాస్టల్లో అదనంగా బోర్ వెల్ ఏర్పాటు చేయాలని, కళాశాలలో పెండింగ్లో ఉన్న భవనాలను పూర్తిస్థాయిలో నిర్మించాలని, రూమ్ లు సరిపోక చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, అధికారుల దృష్టికి అనేకసార్లు తెలియజేసిన



పట్టించుకోవటం ఇప్పటికైనా స్పందించి వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, సంక్షేమ హాస్టల్స్లో హెల్త్ టీచర్స్ లను వెంటనే నియమించాలని, బాలికల హాస్టల్స్ లో రాత్రిపూట వాచ్మెన్ లను నియమించాలని, మెను సక్రమంగా అమలు చేయాలని, మరుగు దొడ్లు నిర్మించి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ బృందం మండల తహసీల్దార్ ఆఫీస్ కి వెళ్లి తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై తాసిల్దార్ ఈ సమస్యలన్నిటిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఆర్. దేవన్న,రాములమ్మ,కామేశ్ రరావు,కొండబాబు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్రెల పంచాయతీ రోడ్డు శంకుస్థాపనకు సర్పంచ్‌కు సమాచారం అందించాం

**ఎంపీపీ అరిసెల సీతమ్మ**



ముంచంగిపుట్టు అక్టోబర్ 30(మనం న్యూస్): జర్రెల పంచాయితీ కర్రిముఖి పుట్టు జంక్షన్ నుండి చీడిపుట్టు మీదుగా మంగేలపడ గ్రామం మెటల్ రోడ్డు శంకుస్థాపనకు జర్రేల సర్పంచ్ బొరగం భాగవతికు ఫోన్ ద్వారా సమాచారం అందించినప్పటికీ సమాచారం ఇవ్వకుండా శంకుస్థాపన ఎలా చేస్తారని పత్రికల్లో వచ్చిన వార్త కథనాలు అవస్తవమని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. రోడ్డు శంకుస్థాపన కొరకై సర్పంచ్ కు సమాచారం ఇచ్చినప్పటికీ రాకపోవడంతోనే జిల్లా చైర్మన్ సుభద్ర తో కలిసి శంకుస్థాపన చేశామని తెలియజేశారు. ప్రోటోకాల్ పాటించకుండా నా పంచాయతీ పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం ఏమిటని మీకు ఎలాంటి హక్కు ఉందని మా మీద ఆరోపించడం ఎంతవరకు సమంజసం అన్నారు. సర్పంచ్ భర్త అయినా నాయకం సురేష్ కు సైతం ఫోన్ ద్వారా సమాచారం తెలపరిచామని అయినప్పటికీ నా మీద నిందఆరోపణలు చేయటం సరికాదని ఆమె అన్నారు. ఒకే పార్టీ నేతలు చిన్న చిన్న పొరపాట్లు ఉంటాయని సరిదిద్దుకోవడానికి ప్రయత్నించుకోవాలె తప్ప దురుసైన మాటలు చెప్పడం సరికాదని ఎంపీపీ సీతమ్మ అన్నారు.

# పేదలకు అండగా ఎర్ర జెండా



నక్కపల్లి అక్టోబర్ 30 మనం న్యూస్: నక్కపల్లి మండలం ఎన్.నర్సాపురం గ్రామంలో సిపిఎం మండల ద్వితీయ మహాసభలు జరిగాయి, ముందుగా పార్టీ జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం ఆవిష్కరించారు, అనంతరం ఇటీవల మరణించిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి,బి.రాజేష్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగు తున్న ధరలు గురించి పట్టించుకోవడం లేదని దీని కారణంగా పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పెరిగిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధరలు పెరుగుదలకు నిరసన గా నవంబర్ నెలలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. ఎంతో వెనుకబడిఉన్న పాయకరావుపేట నియోజకవర్గం లో గల సమస్యలు పరిష్కారం చేయడానికి సిపిఎం ఈ మహాసభ లో కార్యాచరణ రూపొందించచందని తెలిపారు.పేదలకు, దళితులకు,కార్మికులకు, రైతులకు సిపిఎం ఎర్రజెండా అండగా ఉంటుందని తెలిపారు. ఈ మహాసభ లో నక్కపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్,బి.రాము, ఎం మహేష్ బాబు, జీ.రమణ, ఎస్.ఎర్రయ్య,ఆర్.కనక,ఆర్.దండుబాబు,వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ స్థలంలో నిర్మిస్తున్న కట్టడాలను ఆపాలి

**ఐటీడీఏ నిధులతో నిర్మించి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించాలి**

**ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్**



అరకులోయ అక్టోబరు 30 మనం న్యూస్: మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ స్థలంలో పంచాయితి సర్పంచ్ నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ అక్రమ కట్టడాలను నిలుపుదల చేసి,ఐటీడీఏ నిధులతో నిర్మించి స్థానిక నిరుద్యోగులకు షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేశారు.అక్రమంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు నిలుపుదల చేయాలని తాసిల్దార్ కు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు, శరభగూడ కంటబౌన్సుగుడ, తాంగులగూడ గ్రామల నిరుద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కిల్లో జగన్నాథం మగ్గన్న మాట్లాడుతూ,పశుసంవర్ధక శాఖకు సంబందించిన స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ స్థలన్ని ఐటిడిఏ స్వాధీనం చేసుకొని ఐటిడిఏ నిధులతో నిర్మాణం చేసి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించాని డిమాండ్ చేశారు.ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పంచాయతీ పాలకులు ఎక్కడ డబ్బులతో నిర్మాణం చేస్తున్నారో తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.పెదలబుడు పంచాయతీ పరిధిలో గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్డు,తాగునీరు,వీధిలైట్లు నిధులు లేవని చెప్పిన పాలకులు ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి డబ్బులు ఎక్కడినుండి వచ్చాయని ప్రశ్నించారు పెదలబుడుపంచాయితీ పరిపాలన చేస్తుందా లేక వ్యాపారం చేసుకునే పనిలో ఉందా! అనే అనుమానం వ్యక్తం చేశారు

తహాసిల్దార్ స్పందిస్తూ సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అక్రమ కట్టడాలు స్వాధీనం చేసుకుని ఐటీడీఏ నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఆదివాసీ నిరుద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# "బెల్ట్" షాప్స్ నిర్వహిస్తే "బెల్ట్' తీస్తాం



**దేవీపట్నం ఎస్సై షరీఫ్**

దేవీపట్నం అక్టోబర్ 30 (మనం న్యూస్): మండలంలో ఎవరైనా ఎక్కడైనా మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై షరీఫ్ హెచ్చరించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించే వారిపై చర్యలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులకు సంబంధించి ప్రత్యేక నియమ నిబంధనలు విధించడం జరిగిందని, వాటిని ఎవరు అతిక్రమించిన, ఫిర్యాదులు వచ్చిన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు. ప్రధాన రోడ్లు ప్రక్కన, ప్రజలు నివాసం ఉండే ప్రదేశాలలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ, ప్రజలు ఇబ్బందులు పడే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కచ్చితంగా చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ విషయాలకు సంబంధించి అన్ని ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై షరీఫ్ చెప్పారు.



## ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి తిరువీధి సేవ



నక్కపల్లి అక్టోబర్ 30 మనం న్యూస్: లిఅనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం లో గరుడాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నరకచతుర్దశి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను రాజాధి రాజ వాహనంపై అధిష్టింప చేసి గ్రామ తిరువీధి నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయంలో ఉదయం, సాయంత్రం నిత్య కార్యక్రమాలు యదావిధిగా జరిగాయి . అనంతరం శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులతోనూ నరక చతుర్దశి ఉత్సవంలో భాగంగా నరకాసురుని గడ్డి బొమ్మతోనూ గ్రామ తిరువీధి సేవ అనంతరం నరకాసుర వధలో భాగంగా దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## ధనుంజయ్‌కు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు

భీమునిపట్నం, అక్టోబర్ 30, మనం న్యూస్: ఇళ్లు మంజూరు చేయిస్తానని నమ్మబలికి డబ్బులు వసూలు చేస్తున్న టంకల ధనుంజయ్ అనే వ్యక్తి కి డబ్బులు ఇచ్చి ఎవరూ మోసపోవద్దని భీమిలి నియోజకవర్గం, భీమిలి రూరల్ మండలంలోని ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలకు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, భీమిలి రూరల్ మండల సహాయక ఇంజనీర్ పత్రికా ముఖంగా ఒక ప్రకటన లో తెలియచేసారు. గతంలో ఔట్ సోర్సింగ్ సివిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన టంకల ధనుంజయ్ ను భీమిలి రూరల్ మండలం, జిల్లా విధుల నుండి 5 నెలల క్రితం తొలగించడం జరిగిందని తెలియచేసారు. అయినప్పటికీ అతను గ్రామములలో పర్యటించి హౌసింగ్ ఇల్లు మంజూరు చేయించి ఇస్తానని డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ విషయం తెలియని కొందరు అతని మాయలో పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారని అన్నారు. కావున ఈ విషయాన్ని గమనించి అతనికి ఎటువంటి డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా మోసపోయిన ఎడలా గృహ నిర్మాణ సంస్థ వారికి వ్రాత పూర్వకంగా పిర్యాదు చేయాలని కోరారు.



# విద్యుత్ సౌకార్యం కల్పించాలి

**ఆదివాసిలు రెండు చేతులు జోడిస్తూ**

**విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా**



అనంతగిరి అక్టోబర్30(మనంన్యూస్)మండలంలో రొంపెలి పంచాయితీ మారుమూల కొండ శిఖర గ్రామాలైన బూరుగు,చిన్నకోనేల గ్రామాల ఆదివాసీలు తమ గ్రామాలలో విద్యుత్ సౌకార్యం కల్పించాలని విద్యుత్ సబ్ స్టేషన్ కాశీపట్నం ఆవరణంలో బుధవారం రెండుచేతులు జోడించి ఆర్తనాదం చేసారు.మా గ్రామల్లో60 కుటుంబాలు 250 మంది జనాభా జీవనం సాగిస్తున్నామని మా గ్రామానికి విద్యుత్ లైన్ అరకొర ఇచ్చి నాలుగు కుటుంబాలకు మాత్రమే మీటర్లు ఇచ్చారని మిగిలిన 56కుటుంబాలకు విద్యుత్ మీటర్లు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మంజూరులో జాప్యం జరిగిందని రాత్రి వేళలో కట్లపాములు ఇంట్లోచొరబడి భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని నిత్యంప్రాణభయంతో బిక్కుబిక్కుమని ప్రాణ భయంతో జీవిస్తున్నామనీ,పూర్తి స్థాయిలో విద్యుత్ స్తంభాలు వేసి మాకు విద్యుత్ సౌకార్యం కల్పించాలని ఆవేదన వ్యక్తంచేసారు.విద్యుత్ శాఖ సిబ్బందికి 23 కుటుంబాలకి సంబంధించిన ఆధారాలు గత రెండు నెలల క్రితం విద్యుత్ అధికారులకు సమర్పించామని ఎ.ఇనిర్లక్ష్యంతో 4 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని బుకాయించడం సరికాదని అన్నారు మిగతా 56 కుటుంబాలకు పూర్తి స్థాయిలో విద్యుత్ సౌకర్యం అందేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వాటికే రిజిస్ట్రేషన్ చేసి స్తంభాలు వేసామని. చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. 23 దరఖాస్తులు విద్యుత్ శాఖ లైన్మెన్ కి ఇస్తే. మేము నాలుగు దరఖాస్తులు ఇచ్చినవని చెప్తున్నారు. ఈ కార్యక్రమానికి కో నవర్తి సింహాచలం. బూరిగ పెంటయ్య సోముల శంకర్రావు.రొంపెల్లి ఆర్తనాదం సభ్యులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# అడవి బాట వీడి- జనజీవన స్రవంతిలోకి సోడి సుక్కి



అల్లూరి సీతారామ రాజు జిల్లా, చింతూరు మనం న్యూస్ అక్టోబర్ 30, : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాకు చెందిన 25 ఏళ్ల మావోయిస్టు కార్యకర్త సోడి సుక్కి, సిపిఐ (మావోయిస్టు) సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీ టైలరింగ్ టీం సభ్యురాలిగా ఉన్న ఈమె మావోయిస్టు సిద్ధాంతాలపై విసుగుచెంది అల్లూరి సీతారామ రాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అమిత్ బర్దర్, చింతూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు పంకజ్ కుమార్ మీనా సమక్షంలో లొంగిపోయింది.

మావోయిస్టు పార్టీలో పనిచేసే సమయంలో ఆదివాసి యువతపై అవమానం, వివక్షత, అగ్రనేతల పనుల వల్ల ఆమె ఆలోచనలు మారాయి. ప్రస్తుతం తన గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి, సాధారణ జీవితానికి పునరాగమనం చేయాలని సోడి సుక్కి నిర్ణయించుకుంది. అంతేకాకుండా, పునరావాస విధానంలో భాగంగా ఆమెకు రివార్డ్, భూమి, ఉద్యోగం వంటి పునర్వాస సౌకర్యాలు కూడా అందించబడతాయి అని ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా తెలియచేశారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ కమడెంట్, చింతూరు సిఐ దుర్గాప్రసాద్ ఎస్ఐ పేరూరి రమేష్ ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ హేమసుందర్‌కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

**వచ్చే నెల 3న విజయవాడలో ప్రధానం చేయనున్న 'తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ**



విశాఖపట్నం, అక్టోబర్ 30 మనం న్యూస్: సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందరరావుకు విజయవాడకు చెందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రకటించింది. నవంబర్ మూడో తేదీ సాయంత్రం విజయవాడ గాంధీనగర్ లోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఆ సంస్థ నిర్వహించనున్న ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ హేమసుందర్ ను ముఖ్య అతిథులచే ఘనంగా సత్కరించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డా.మాడుగుల రత్నకుమారి,ప్రధాన కార్యదర్శి డా.యామీ రత్నంలు తెలిపారు. హేమసుందర్ జర్నలిస్ట్ గా గత మూడు దశాబ్దాల కాలం నుంచి సమాజాభివృద్ధికి అసాధారణమైన సహకారం అందించినందుకు గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు.

## నవంబర్ ఒకటవ తేదీ ఉదయం కల్లా పెన్షన్ పంపిణీ జరగాలి

నక్కపల్లి అక్టోబర్ 30 మనం న్యూస్: నవంబర్ ఒకటో తేదీ ఉదయం కల్లా పెన్షన్లు పంపిణీ ప్రారంభించాలి అని ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు అన్నారు. బుధవారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు అందరు కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్ లుతో సమావేశం ఏర్పాటు చేసి నవంబర్ 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ గురించి సమావేశం నిర్వహించారు. నగదు గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం 5 గంటలకు పెన్షన్స్ పంపిణీ అన్ని సచివాలయం ల పరిధిలో అన్ని క్లస్టర్స్ నందు స్టార్ట్ చేసి 99%పంపిణీ చేయమని ఆదేశించారు.ఈ కార్యక్రమం నందు అందరు కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు హాజరు అయ్యారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

భీమునిపట్నం, అక్టోబర్ 30, మనం న్యూస్: స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని, సేవా దృక్పథం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులు ర్యాగింగ్, మత్తు పదార్థాలు వంటి దురాలోచనలు రాకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉన్న మంచి అవకాశాలను జూనియర్ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆట పోటీలకు బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల గారు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.

**ఒక వైపు ఉచిత గ్యాస్ బండ -**

## మరోవైపు విద్యుత్ చార్జీల గుది బండ !

**కూటమి ప్రభుత్వానికి ఇది న్యాయం కాదు అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి - సిపిఐ**

మధురవాడ అక్టోబరు 30 మనం న్యూస్ : దీపావళి కానుకగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఉచితంగా ఇస్తామన్న హామీ అమలు చేసి ఇంకోపక్క నవంబరు 1వ తేదీ నుండి 6078 కోట్లు రూపాయలు విద్యుత్ చార్జీలు భారం మోపడం న్యాయం కాదని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం మధురవాడ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన నిరసనలో పైడిరాజు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు వలన ఉమ్మడి విశాఖ జిల్లాలో 25 లక్షలు వినియోగదారులైన పేద, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలపై 15 కోట్లు రూపాయలు అదనపు భారం పడుతున్నదని ఎన్నికలు ముందు విద్యుత్ చార్జీలు పెంచమన్న కూటమి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పైడిరాజు కోరారు. అనంతరం విద్యుత్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పొలాకి శ్రీనివాసరావుకి పెంచిన చార్జీలు తగ్గించాలని సిపిఐ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యురాలు ఎం డి బేగం, ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, కె అరుణకుమార్, ఎం ఎస్ పాత్రుడు, కె రాం మహేష్, బి కేశవయ్య, ఎన్ త్రినాధ్, ఎం బంగారయ్య, షేక్ కాశీషా జి వేలంగినిరావు తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 2 న రాష్ట్ర ముఖ్యమంత్రి విజయనగరం జిల్లాకు పర్యటన

**కొత్తవలస మండలం దెందేరులో పర్యటించనున్న సిఎం చంద్రబాబు**

**రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు మరమ్మతులకు ఇక్కడినుంచే శ్రీకారం**

**ముఖ్యమంత్రి పర్యటన సమీక్షించిన జిల్లా కలెక్టర్**

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో (విజయనగరం), అక్టోబర్ 30 మనం న్యూస్: నవంబర్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలో పర్యటించనున్నారు. గత ఐదేళ్లలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులను ఆయన జిల్లానుంచి ప్రారంభించనున్నారు. దీనిలో భాగంగా ఆయన ఆరోజు ఉదయం 10.30 గంటలకు కొత్తవలస మండలం దెందేరు జంక్షన్ వద్ద పనులకు శ్రీకారం చుడతారు. సుమారు రూ.826 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా గోతులు పూడ్చే పనులను తమ స్వహస్తాలతో ప్రారంభిస్తారు. సిఎం పర్యటించే ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఖరారు చేసారు. ఎమ్మెల్యే లలిత కుమారి, జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో కలిసి బుధవారం శృంగవరపుకోట నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విస్తృతంగా పర్యటించారు. పలు చోట్ల దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఎల్.కోట మండలం గోల్డ్ స్టార్ జంక్షన్,



ఎస్.కోట మండలం తామరాపల్లి, కొత్తవలస మండలంలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. సుమారు 13 కిలోమీటర్లు పొడవు ఉన్న కొత్తవలస - సబ్బవరం రహదారి బాగా గుంతలు పడి దెబ్బతినడంతో ఈ రోడ్డును ఖరారు చేశారు. సమీపంలోని సంతపాలెం వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

అంతకుముందు శృంగవరపుకోట తాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. సీఎం పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రెండో తేదీన సీఎం జిల్లాలో పర్యటించనున్నారని ప్రకటించారు. రోడ్డు మరమ్మతులను ప్రారంభించిన అనంతరం ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, నేషనల్ హైవే, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులతో సమీక్షిస్తారని, అనంతరం మీడియాతో మాట్లాడతారని వెల్లడించారు. రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిని వివరిస్తూ ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డీఆర్డీఏ పీడీ ఎ .కళ్యాణ చక్రవర్తి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ, ఆర్ అండ్ బి ఎస్ఈ కాంతిమతి, ఆర్డీఓ డి.కీర్తి, కోళ్ల రామప్రసాద్, గొంప కృష్ణ తదితర టిడిపి నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర ఉత్సవములు ఏర్పాట్లు

**పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పలు శాఖల అధికారులులి**

**సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని సూచన**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు**





విశాఖపట్నం అక్టోబర్ 30 మనం న్యూస్: ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్య దేవత విశాఖపట్నం బురిజుపేట లో కొలువుతీరిన శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర ఉత్సవాలు 2.12. 24 నుండి 30.12.24 వరకు నిర్వహించబోవు సందర్భంలో ఏర్పాట్ల విషయమై స్థానిక శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు నేడు దేవాలయముకు విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి ,ఇతర అధికారులతో దేవాలయ ప్రాంగణంలో క్యూలైను ,బయటకు వెళ్లి మార్గము, రహదారులను పరిశీలించి గత ఉత్సవం దృష్టిలో ఉంచుకొని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమమైన ఏర్పాట్లు చేయుటకు వారి యొక్క ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పలు సూచనలు చేశారు. అదేవిధంగా మార్గశిర మాసంలో భక్తులు అధిక సంఖ్యలో శ్రీ అమ్మవారిని దర్శించుకున్న అవకాశం ఉన్నందున, వారికి కనీస వసతులులైన క్యూలైన్లు చలువ పందులు త్రాగునీరు సరఫరా మహిళల ఉన్నవి ఏర్పాట్లు చేయమని సూచించారు. ఎన్నడూ లేని విధంగా , సామాన్య భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి దేవుడు బాబు , %ఎఅ% సింహాద్రి నాయుడు, స్థానిక కార్పొరేటర్ నరసింహా చారి, పోలీసు అధికారులు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కే శోభారాణి ,కార్యనిర్వాహ ఇంజనీర్ సిహెచ్ వి రమణ, సహాయ కార్యనిర్వాహణాధికారి తిరుమలేశ్వరావు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

భీమునిపట్నం, అక్టోబర్ 30, మనం న్యూస్: స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని, సేవా దృక్పథం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులు ర్యాగింగ్, మత్తు పదార్థాలు వంటి దురాలోచనలు రాకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ ఎస్వీఎల్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉన్న మంచి అవకాశాలను జూనియర్ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆట పోటీలకు బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల గారు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.

## సత్యార్థ ప్రకాశకులు స్వామి దయానంద సరస్వతి



అనంతగిరి అక్టోబర్30(మనంన్యూస్): మండలంలోని నడిమివలస ఎంపీపీ పాఠశాల ఆవరణలో స్వామి దయానంద సరస్వతి వర్ధంతి కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,స్వామిదయానంద సరస్వతి 1824 ఫిబ్రవరి12న గుజరాత్ రాష్ట్రంలోని టంకార గ్రామంలో జన్మించారని,ఆర్య సమాజ స్థాపించి దారిద్యం అన్యాయాన్ని ఎదిరించి పోరాడిన ముని హిందూధర్మ స్థాపనకు నడుం బిగించిన ఋషి,1857 స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించి ఎందరో స్వాతంత్ర సమరయోధులను ప్రేరణ అయిన పండితుడని విద్యార్థులకు అవగాహన చేసారు. కార్యక్రమంలో భాష వాలంటీర్ మహేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ఉపేంద్ర బాబు జన్మదిన వేడుకలు




విశాఖపట్నం అక్టోబర్ 30 మనం న్యూస్: యంగ్ టైగర్, మిలీనియం హీరో కంచర్ల ఉపేంద్ర బాబు జన్మదిన వేడుకలు విశాఖలో ఘనంగా జరిగాయి. డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నభూతో నభవిష్యతి అన్న చందాన వేడుకలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, అభిమానులు సమక్షంలో ఉపేంద్ర బాబు భారీ కేక్ ను కట్ చేసి వారితో అనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఉపేంద్ర బాబుకు పలువురు పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర బాబు నటించిన కంచర్ల, ఉపేంద్ర బి పార్మసి, ఐపీసీ 369, అనగనగా కథలో, ఉపేంద్ర గారి అడ్డా, 1920 భీమినిపట్నం, వధ, (ఒక దీరుడు కథ), విక్రమ్ కె దాస్, చిత్రాల టీజర్స్ ను ప్రముఖల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కాగా ఉపేంద్ర 9వ చిత్రాన్ని ప్రముఖ దర్శకులు గంగిరెడ్డి తీస్తుండగా, 10వ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తీయడానికి ముందుకు వచ్చింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ తన చిత్రాల్లో విశాఖ కళాకారులకు పెద్ద పీట వేసినట్టు చెప్పారు. సినీ నటులు ఉపేంద్ర బాబు మాట్లాడుతూ ప్రేక్షకులు తన చిత్రాలను ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను సమ్మోహన పరిచాయి. కార్యక్రమంలో కంచర్ల సుబ్బలక్ష్మి, కంచర్ల సునీత, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, యాద కుమార్, ఉపకార్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్, నాగు, అరుణ, జె ఎం నెహ్రు, రాజేంద్ర ప్రసాద్, జనార్దన్, గెంబలి జగదీష్, కళాకారులు, కళాసంస్థల అధినేతలు, కంచర్ల కుటుంబ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.